# సహకార ప్రబోధము

## ప్రశ్నలు-జవాబులు

Scanned by CamScanner

**Sahakara Prabhodham**

First Edition : 2003

Publisher :
**Sahakara Samkshema Samithi**
**(Sahakara Dharma Prachara, Seva Samstha)**
H.No. 1-10-134/11(3) Mayurmarg,
Begumpet, Hyderabad - 500 016. A.P.
Phone : 040-27768911

Price : **Rs. 3/-**

Lasertypesetting by :
**Soft Systems**
Ph. 27600272

Printed at :
**Sushma Graphics**
No.3-5-1113/32, Kachiguda X Road,
Hyderabad - 27.

Scanned by CamScanner

# ముందు మాట

సహకార విధానపు మౌలిక భావన, భావ జాలము, సహకార సైద్ధాంతిక అంశాలు, వాటి నైతిక విలువలు ప్రజలలో విరివిగా ప్రచారం చేయడమే ప్రధానాధ్యేయంగా ఏర్పడింది. "సహకార సంక్షేమ సమితి" అనే స్వచ్ఛంద సేవా సంస్థ. మా యొక్క ధ్యేయాలలో భాగంగానే "సహకార సాహిత్యాలు" అనే చిన్న చిన్న పుస్తకాలను వెలువరిస్తున్నాం. ఆ పరంపరలో ఇది ఏడవది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాకర యూనియన్ లిమిటెడ్ వారి మాసపత్రిక "సహకార సమాచారమ్"లో "సహకార ప్రభోదము" శీర్షికన ప్రశ్నలు-జవాబులు నిర్వహించాను, ఏప్రిల్ 1999 నుండి సెప్టెంబరు 99 సంచిక వరకు శీర్షికను నిర్వహించిన అంశాలు, సహకార సిద్ధాంతాన్ని వర్తమాన, ఆర్థిక సాంఘీక దృక్కోణంలో బలోపేతం చేయడంగా ఉన్నందున సహకార సభ్యుల ఉపయోగార్ధము "సహకార ప్రబోధము" అనే యీ చిన్న పుస్తకము ప్రచురిస్తున్నాం. సహకార కార్యకర్తలు, సభ్యులు తమ అభిప్రాయాలు వ్యక్తికరిస్తారని ఆశిస్తున్నాం. సహకార సమాచారము సౌజన్యంతో ప్రచురిస్తున్నాం.

సంభారపు భూమయ్య
డైరెక్టర్
సహకార సంక్షేమ సమితి

తేది : 22.7.03



Scanned by CamScanner

# సహకార ప్రబోధము

## ప్రశ్నలు-జవాబులు

ప్ర: సహకార విధానము ఏమి కోరుతుంది?

జ: సమాజములో తారతమ్యాలు ఆర్థికంగాను, సాంఘీకంగాను ఉన్న వాస్తవాన్ని సహకార విధానము గుర్తిస్తుంది. ఈ తారతమ్యాలను ఇంకేమాత్రము పెంచకుండా, తక్కువ ఆదాయము లేదా ఏమీలేని వ్యక్తులలో ఆర్థిక స్వయం సమృద్ధి చెందింపడానికి కృషి చేస్తుంది. పెట్టుబడి దారి విధానములో ఉత్పత్తి విధానంలో పాల్గొంటున్న భూమి, పెట్టుబడి, శ్రమశక్తి మరియు నిర్వహణ భాగాలకు వాటి విలువకు మూల్యము చెల్లింప బడుతున్నది. భూమికి అద్దె లేదా కౌలు, పెట్టుబడికి వడ్డీ, శ్రమశక్తికి కూలి, జీతం మరియు నిర్వహణకు, నిర్వహణ ఖర్చులు చెల్లింప బడుతున్నాయి. ఈ నాలుగు విభాగాలకు ఖర్చులు చెల్లింప బడగా మిగిలిన మొత్తం, పెట్టుబడి తెచ్చిన వ్యక్తి, వ్యక్తులకు చెల్లింప బడుతుంది.



Scanned by CamScanner

కాగా దీనికి సమాధానంగా సహకార విధానము ఏర్పడింది. ఈ విధానానికి మూలపురుషులు "రాక్ డెల్ పయానీర్స్' ' ఈ సహకార విధానంలో పెట్టుబడికి పరిమిత వడ్డి లేదా డివిడెండ్ చెల్లింపబడుతుంది. శ్రమ శక్తికి కూలీ, జీతంతో పాటు, "మిగులు"కు కారణభూతమైన శ్రమ శక్తి అందించిన దామాషా ప్రకారము వారికి "పెట్రోనైజ్ డివిడెండ్" చెల్లింపబడుతుంది. తద్వారా సంపద న్యాయబద్ధముగా వికేంద్రీకరించబడి అందరూ ఆర్థి కంగా అభివృద్ధి చెందుతారు. ఇక్కడ "శ్రమ" అనగా పరపతి సంఘంలో పరపతి పొందినవారు, మార్కెటింగ్ సంఘంలో తమ ఉత్పత్తులను అందించిన సభ్యులు, వినిమయ సంఘంలో వినిమయ దారుడు, పాల ఉత్పత్తి సంఘంలో పాలు పోసిన సభ్యులు అని భావము.

అంతే కాకుండా వ్యక్తి సంఘజీవిగా బ్రతకాలని సహకార విధానము కోరుకుంటుంది. నైతిక, సమాజిక విలువలు విధిగా పాటించాలని ఆశిస్తుంది.



Scanned by CamScanner

సంపదగల వారి నుండి తీసి, లేని వారికి పంచాలని సహకార విధానం కోరుకోదు. సంపద ఏర్పడే విధానాన్ని మాత్రమే వికేంద్రీకరిస్తుంది.

అందుకే రాజరీక వ్యవస్థలు, నియంతృత్వ వ్యవస్థలు, ప్రజాస్వామిక వ్యవస్థలు తమ ప్రజల ఆర్థిక అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఈ సహకార విధానాలను అమలు పరుస్తున్నాయి.

**ప్ర: సహకార విధానము ప్రైవేటు విధానము కాదా ?**

జ: కాదు. ప్రజలు తమ ఉత్పత్తి అవసరాలు, వినిమయ అవసరాలు, ఇతర సేవలు పొందటానికి ఐక్యమై సహకార సంఘముగా ఏర్పడుతారు. తనకు అవసరమగు మొత్తములో కొంత నిర్ణీత మొత్తాన్ని మదింపు చేస్తారు. అదే వాటాధనం. ఈ మొత్తం, వారి అవసరాలను, సమిష్ఠి ప్రయోజనము కొరకు తగ్గించుకొనగా ఏర్పడిన మొత్తముగా చెప్పవచ్చును. సభ్యులు అవసరాలు సమకూర్చుకునే క్రమములో సహకార సంఘం వ్యాపారం నిర్వహిస్తుంది.



Scanned by CamScanner

కాగా వ్యక్తులు తమ మిగులు మొత్తాలను లాభము ఆర్జించడానికి పెట్టుబడిగా పెట్టి వ్యాపారం చేస్తారు. ఇక్కడ భేదము గమనించాలి. సభ్యుల సమాజ అవసరాల పొందటానికి సహకార సంఘం వ్యాపారం నిర్వహిస్తుంది. కాని వ్యక్తులు అదే ప్రైవేటు దారుడు లాభం పొందటానికి వ్యాపారం నిర్వహిస్తారు.

**ప్ర: సహకార విధానము అంటే ఏమిటి ?**

జ: ముందు వ్యక్తిగత వ్యాపార సంస్థల స్వభావాన్ని గూర్చి తెలుసుకుంటే, సహకార విధానము గూర్చి తెలుసుకో వడము సులభతరమవుతుంది. వ్యక్తిగత వ్యాపార సంస్థ పెట్టుబడి దారి ఆర్థిక వ్యవస్థకు మూలము. ఇది ఒక ఆర్థిక వ్యవస్థ. దీనిలో ఆర్థిక స్తోమత గల వాడే చివరికి జయిస్తాడు, ఇందులో సంస్థలకు-సంస్థలకు, వ్యక్తులకూ వ్యక్తులకూ పోటీ ఏర్పడుతుంది. ఈర్ష్యలు, వ్యక్తిగతమైన పోటీలు ప్రభలుతాయి. లాభాలు ఆర్జించడమే ఏకైక



Scanned by CamScanner

ధ్యేయంగా ఈ సంస్థలు ఎటువంటి పనికైనా సిద్ధపడు తాయి. దీనిలో సంపదని కేంద్రీకరించబడుతుంది.

సహకార విధానమనేది పెట్టుబడిదారీ విధానంలో నుంచి పుట్టిన సుగంధ పుష్పమన్నారు కొందరు ఆర్థిక వేత్తలు. వ్యక్తిగత అవసరము, ఇతర వ్యక్తుల అవసరము ఒకే రకమైనవి అయిన పరిస్థితులలో వాటిని సమకూర్చు కొనుటకు ఏర్పడినది సహకార సంస్థ. ఇది సహకార ఆర్థిక విధానానికి మూలము. ఇదీ కూడ పెట్టుబడిదారి ఆర్థిక విధానము వలే ఒక ఆర్థిక విధానము. వ్యక్తుల ఆర్థిక, సాంఘీక అభివృద్ధి ప్రయోజనాల నిమిత్తం జిలా పరంగా, రాష్ట్ర పరంగాను, జాతీయ పరంగాను సహకార సంస్థలు ఐక్యమై ఉద్యమంగా ముందుకు వస్తాయి. అందుకే సహకార ఉద్యమము అంటారు. ప్రజలే చురుకుగా పాల్గొని, లబ్ది పొందుతారు కాబట్టి సహకార ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా పేర్కొంటారు. సహకార విధానములో



Scanned by CamScanner

పెట్టుబడికి కాకుండ వ్యక్తులకే ప్రాముఖ్యత ఉంటుంది. ఈ విధానంలో సంపద ఏర్పడే క్రమము వికేంద్రీకరింపబడి అందరూ ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతారు. ఈ విధానము ద్వారా ఉత్పత్తులకు గిట్టుబాటు ధర, స్వయం ఉపాధి పొందవచ్చును. నేటి సరళీకృత ఆర్థిక విధానాలలో చిన్న సన్నకారు రైతులను, చిన్న ఉత్పత్తిదారులను బహుళ కంపెనీలు, గుత్త సంస్థల నుండి సహకార విధానముతో సంరక్షించవచ్చును.

**ప్ర: సహకార సంస్థలకు ప్రభుత్వము వాటాధనము ఎందుకు సమకూర్చాలి ?**

జ: పెట్టుబడి ఆర్థిక విధానము ప్రభుత్వ జోక్యాన్ని నిరసించినట్లే సహకార ఆర్థిక విధానము కూడా నిరసిస్తుంది. ప్రైవేట్ వ్యాపార, ఆర్థిక సంస్థలు తమ వాటాధనమును, నిర్వహణా ధనాన్ని, ఓపెన్ మార్కెట్‌లో వాటాల, డిబెంచర్ల, అమ్మకము ద్వారా సేకరిస్తాయి. కాని సహకార సంస్థల వాటాలు ఓపెన్ మార్కెట్‌లో కొనడమూ, అమ్మేయడమూ



Scanned by CamScanner

జరుగదు. సహకార సంస్థలు తమకు కావలసిన వాటాధనాన్ని సంస్థ సేవ అవసరమనుకొనే వ్యక్తుల వద్ద నుంచే సమకూర్చుకోవాలి.

ఆధునిక సహకార సంస్థలకు వాటాధనము అవసరము ఎక్కువ. ఇందులకు సభ్యుల స్వశక్తి మీద ఆదర్శము మీద ఆధారపడటము సాధ్యము కాదు, ఏందుకంటే సహకార సంస్థలలోని సభ్యులలో అధిక సంఖ్యాకులు చిన్న, సన్నకారు, రైతులు చేతివృత్తిదారులు, బలహీన వర్గాలకు చెందిన వారే. అందుచేత ప్రభుత్వము నుంచి వాటాధనము రూపకంగా ఆర్థిక చేయూత కోరబడుతుంది. ప్రభుత్వం ఎందుకు సహాయము చేయాలని ప్రశ్న ఉదయి స్తుంది. మనది ప్రజాస్వామిక ప్రభుత్వము. ఇంతవరకు ప్రజల ఆర్థిక అవసరాలు అందించటంలో ప్రైవేట్ వ్యక్తి, సంస్థలు అనేక రకాలైన దోపిడికి ప్రజలను గురిచేసినా యని నిరూపితమైంది. ప్రత్యామ్నాయంగా ప్రజల కొరకు ప్రజలచే ఏర్పరచుకొన్న ప్రజా ప్రభుత్వాలు, ప్రజల ఆర్థిక సాంఘీక



Scanned by CamScanner

అభివృద్ధికై తోడ్పాటు నిస్తున్న సహకార సంస్థలకు ఆర్థిక సహాయము చేయడము వాటి సామాజిక, నైతిక బాధ్యత అయినందున సహకార సంస్థలకు వాటా ధనమును సమకూరుస్తున్నాయి.

**ప్ర: సరళీకృత ఆర్థిక విధానంలో సహకార ఆర్థిక విధాన మనగలుగుతుందా ?**

జ: భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానము చేసుకుంటున్న సంధీ కాలము ఇది. సరళీకృత ఆర్థిక విధానాల ద్వారా మార్కెట్ తరహా ఆర్థిక వ్యవస్థను నిర్మించాలని కృషి జరుగుతుంది. దేశాల భౌగోళిక సరిహద్దులు నామమాత్రపు రేఖాచిత్రాలుగా ఉండి వస్తు మార్పిడులకు ప్రపంచవే విశాల మార్కెట్‌గా రూపొందుతున్న కాలము ఇది. దీనిలో మార్కెట్‌దారు బహుళజాతి సంస్థలు, బడా గుత్తా ఆర్థిక సంస్థలు మాత్రమే వ్యవహారంలో ఉంటాయి. ఏ ఆర్థిక వ్యవస్థ మనుగడ అయినా ప్రజల ఆదరణ మీదె ఉంటుంది.



Scanned by CamScanner

మార్కెట్ ఎకానమీ స్వభావము పెద్ద ఎత్తున చిన్న, చిన్న పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, చిన్న చిన్న వ్యవసాయ, చేతి వృత్తిదారులు తమ సంస్థలను తప్పనిసరిగా మూత వేయవలసి వస్తుంది. దాని వలన నిరుద్యోగం పెరుగుతుంది. ప్రజలలో కొనుగోలు శక్తి తగ్గుతుంది. పారిశ్రామిక ఉత్పత్తులకు "గిరాకి" తగ్గి ఆర్థిక మాంద్యము ఏర్పడుతుంది. ఇది తూర్పు ఆగ్నేయ రాజ్యాలలో జరిగింది. మన దేశంలో మాంద్యము ప్రాథమిక స్థాయిలో ఉది.

దీనికి సమాధానంగా, సహకార ఆర్థిక విధానమును కొన్ని క్షేత్రాలలో ప్రోత్సహించడము ద్వార భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో విజయవంతంగా అనుసంధానము చేయవచ్చు. భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, పట్టణ మధ్య తరగతి ప్రజలకు సంబంధించిన వ్యవస్థను పూర్తిగా సహకార ఆర్థిక విధానాలకు కేటాయించాలి. అనగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో బహుళజాతి, పెద్ద పెద్ద ఆర్థిక సంస్థలు ప్రవేశించ కూడదు. భారత



Scanned by CamScanner

గ్రామీణ వ్యవసాయ రుణ అవసరాలు మార్కెటింగ్, నిర్మాణం, పట్టణ మధ్య తరగతి ప్రజల రుణ, వినిమయ క్షేత్రాల సేవలను సహకార రంగం ద్వారానే అందించాలి. తద్వారా ప్రజలు ఆర్థిక ప్రక్రియలో చురుకుగా పాల్గొనడము ద్వారా వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది. అప్పుడు పారిశ్రామిక ఉత్పత్తులకు గిరాకి పెరిగి పరిశ్రమ అభివృద్ధి చెందుతుంది. ఆర్థిక మాంద్యము పోతుంది. ఓ రకంగా సహకార ఆర్థిక విధానము మార్కెట్ ఎకానమి అభివృద్ధికి సహాయకారిణిగా ఉంటుంది.

**ప్ర: ఏ అంశాల ఆధారంగా సహకార విధానము, ప్రైవేట్ విధానమునకు భిన్నమైనది?**

జ: రెండు అంశాల ఆధారంగా సహకార విధానము, ప్రైవేట్ విధానానికి భిన్నమైనది.

ఒకటి ఉనికి. ఆ సంస్థ ఉనికిలోకి ఎలా వచ్చింది అనేది ముఖ్యం. తమ ఉత్పత్తి అవసరాలు వినిమయ అవసరాలు, ఇతర సేవలు ఒక వ్యక్తిగా సమకూర్చుకో లేని వ్యక్తులు



Scanned by CamScanner

కలిసి సంస్థగా ఏర్పడి వాటిని పొందటము సహకార సంస్థగా పేర్కొనవచ్చును. ఈ అవసరాలు పొందే క్రమములో సంస్థ ఆర్థిక పటిష్ఠతకు తమ అవసరాలు తగ్గించుకొని మదింపు చేయుట ద్వారా ఏర్పడినదే వాటాధనము.

కాగా లాభం ఆర్జించటానికి ఒక వ్యక్తిగాని, వ్యక్తుల సమూహముగాని ఏర్పాటు చేయు సంస్థను ప్రైవేట్ విధానముగా పేర్కొనవచ్చు. దీనిలో వారు డబ్బును పెట్టుబడిగా పెడతారు. అనగా సహకార సంస్థలో పెట్టుబడి, సభ్యుల అవసరాలు తగ్గించుకోవడం ద్వారా ఏర్పడినది. కాని ప్రైవేట్ సంస్థలో, వ్యక్తులు తమ మిగులు సంపదను, లాభం కొరకు పెట్టుబడిగా ఏర్పడినది.

సహకార సంస్థలు వ్యక్తుల కలయిక కాగా ప్రైవేట్ సంస్థలు పెట్టుబడుల కలయిక.

రెండు; మిగులు మొత్తాల పంపిణి, సహకార సంస్థలో మిగులు మొత్తాన్ని సంస్థ ఆర్థిక పటిష్టతకు కేటాయించ



Scanned by CamScanner

డము, సభ్యులు సంఘముతో చేయు లావాదేవీల నిష్పత్తితో లాభము పంచి పెట్టబడును. సభ్యుల వాటాధనము పై పరిమితమైన వడ్డీ మాత్రమే చెల్లింప బడుతుంది. కాగా ప్రైవేట్ విధానములో లాభమును మొత్తం, పెట్టుబడి పెట్టిన వారికి చెందుతుంది.

పై రెండు అంశాలు (భావనలు) స్వచ్ఛంద, వివక్ష రహిత సభ్యత్వము మరియు సభ్యుడి ఆర్థిక పరభాగ స్వామ్యం అనే సహకార సూత్రాలలో అన్వయించబడింది.

ప్ర: **సహకార ఫెడరలిజమ్ అంటే ఏమిటి ?**

జ: ప్రాథమిక సంఘాలు తమ సభ్యుల ఆర్థికావసరాల తీర్చడానికి కేంద్ర సంఘాలుగా ఏర్పడుతాయి. కేంద్ర సంఘాలు రాష్ట్ర సంఘాలుగా, రాష్ట్ర సంఘాలు జాతీయ సంఘాలుగా ఏర్పడుతాయి. ఈ విధంగా ఏర్పడినంత మాత్రాన, ప్రాథమిక సంఘాల స్వయం పరిపాలన, బాధ్యతను కేంద్ర సంఘాలకు అప్పజెప్పవు. సహకార



Scanned by CamScanner

ఉద్యమములో కేంద్ర వ్యవస్థకు సర్వాధికారాలు లేవు. కాని ప్రాథమిక సంఘాలకు తమ పరిధిలో సర్వాధికారాలు ఉన్నాయి. దీనినే సహకార ఫెడరలిజమ్ అంటారు.

**ప్ర: రాజకీయ ప్రజాస్వామ్యానికి, సహకార ప్రజాస్వామ్యానికి భేదము ఏమిటి ?**

జ: రాజకీయ ప్రజాస్వామ్యములో, ప్రాథమిక సంస్థలు, కేంద్ర సంస్థలు చట్టబద్ధంగా విధించే పరిమితులకు లోబడి తమ పరిపాలనను నిర్వహిస్తాయి. ఈ పద్ధతి ద్వార అధికారము కేంద్రీకృతమవుతుంది. కాగా సహకార ప్రజాస్వామ్యములో ప్రాథమిక సంఘాలు స్వయం పరిపాలనను నిర్వహిస్తాయి. ప్రాథమిక సంఘాలకు కేంద్ర సంఘాలు ధన సహాయం, వివిధ రకాలైన సహాయము అందించినా, ప్రాథమిక సంఘాలపై కేంద్ర సంఘము పెత్తనం చెలాయించే అధికారం గాని, వాటి పరిపాలన విషయంలో జోక్యం కల్పించుకొనే అధికారంగాని లేదు.



Scanned by CamScanner

ఇదే రాజకీయ ప్రజాస్వామ్యానికి సహకార ప్రజా స్వామ్యానికి గల భేదము.

**ప్ర: అంతర్జాతీయ సహకార సమితి (International Co-operative Alliance) గూర్చి వివరించండి ?**

జ: అంతర్జాతీయ సహకార సమితి 1895లో ఏర్పడింది. ఈ సంస్థ ప్రపంచంలోని అన్ని దేశాలలో సహకార ఉద్యమ వ్యాప్తికి కృషి చేస్తుంది. సహకార సంస్థను, నిర్వహించడానికి, సూత్రాలను రూపొందించడానికి ఇది అధికార యుత అంతర్జాతీయ సంస్థ. రాక్‌డెల్ పాయనీర్స్ ప్రతిపాదించిన సహకార సూత్రాలను, మారుతున్న రాజకీయ, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా 1937, 1966 మరియు 1995 సహకార సూత్రాలను రూపొందించింది.

**ప్ర: సంగ్రహముగా రాక్‌డెల్ సూత్రాలు, మారినవి మరియు ఈ రోజు అమలులోనున్న సహకార సూత్రాలను తెలపండి?**



Scanned by CamScanner

జ: సంక్షిప్తముగా అంతర్జాతీయ సహకార సమితి (ఐ.సి.ఏ.) సహకార సూత్రాలను ప్రకటించిన పూర్వాపర పరిస్థితులను తెలుపుతూ, కాలానుగుణంగా రూపొందించిన సూత్రాలను సంగ్రహంగా యిస్తున్నాను.

1930లో ఆస్ట్రియా దేశంలో వియన్నాం పట్టణంలో 13వ అంతర్జాతీయ సహకార కాంగ్రెస్ సమావేశం నిర్వహించ బడింది. రాక్‌డెల్ సూత్రాలు వివిధ దేశాలలో ఏ రకంగా అన్వయింపు చేస్తు అమలు చేస్తున్నారో పరిశీలించాలని ఓ తీర్మాణం ద్వారా ప్రత్యేక కమిటీని కోరింది. ఆ తీర్మాణానికి అనుగుణంగా ప్రత్యేక కమిటి పరిశీలించి 1934లో లండన్ పట్టణంలో జరిగిన 14వ అంతర్జాతీయ సహకార కాంగ్రెస్‌కు తన రిపోర్టును నివేదించింది. ఈ రిపోర్టు పై వివిధ అంశాల పై వ్యతిరేకాలు ప్రదర్శితమ యినాయి. తిరిగి సమగ్రమైన పరిశీలనతో 1937లో పారిస్ పట్టణంలో జరిగిన 15వ సహకార కాంగ్రెస్‌కు నివేదించగా, ఏడు రాక్‌డెల్



Scanned by CamScanner

సూత్రాలలో నాలుగు మాత్రమే అంతర్జాతీయంగా అమలు చేయవచ్చునని తీర్మానించింది.

1963లో 22వ సహకార కాంగ్రెస్ ఇంగ్లాండ్‌లో జరిగింది. దీనిలో సహకార సూత్రాల సంఘాన్ని ఏర్పరచి, ఇది 1937 సూత్రాల అన్వయింపును పరిశీలించి తన రిపోర్టును 1966లో వియన్నాలో జరిగిన 23వ సహకార కాంగ్రెస్‌కు నివేదించింది. రిపోర్టు ఆధారంగా కాంగ్రెస్ (6) ఆరు సహకార సూత్రాలను గుర్తించింది.

1988లో స్వీడెన్ దేశంలో జరిగిన 29వ సహకార కాంగ్రెస్ సమావేశమై వివిధ దేశాలలో సహకార ఉద్యమం పట్ల ప్రభుత్వాల దృక్పథాలు మారుతున్న నేపథ్యంలో సహకార సూత్రాలను పునః నిర్వచించాలని కోరింది. దీనికి అనుగుణంగాని, ఐ.సి.ఏ. పరిశీలించి, 1992 జపాన్‌లో జరిగిన 30వ కాంగ్రెస్‌కు నివేదించింది. ఈ కాంగ్రెస్ సమావేశం, మరింత లోతుగా సూత్రాలపై పరిశీలన జరిపి 31వ కాంగ్రెస్‌కు నివేదించాలని కోరింది.

1995 మంచెస్టర్, ఇంగ్లాండ్‌లో 31వ అంతర్జాతీయ



Scanned by CamScanner

సహకార కాంగ్రెస్ సమావేశమై, తిరిగి రూపొందించి, సహకార సూత్రాలను, సహకార గుర్తింపు ప్రకటనను ఆమోదించింది. సంగ్రహముగా వివిధ కాలంలో ప్రకటిత మైన సహకార సూత్రాలను ఈ విధంగా ఉన్నాయి.

**రాక్‌డేల్ సూత్రాలు :**

1. ప్రజాస్వామ్య పరిపాలన
2. అందరికి సభ్యత్వంలో సమానావకాశాలు
3. పెట్టుబడికి పరిమిత ప్రతిఫలము
4. పోషక నిష్పత్తి ప్రకారం లాభంలో భాగం.
5. రొక్కం లావాదేవీలు
6. రాజకీయ, కుల, మత, వర్గాలపై తటస్థంగా ఉండటం.
7. విద్యాభివృద్ధిని ప్రోత్సహించుట.

**1937 రూపొందించిన సహకార సూత్రాలు**

**ఏ) అత్యవసరమైన ముఖ్య సూత్రాలు :**

1. అందరికి సభ్యత్వంలో సమానావకాశాలు కల్పించడం.
2. ప్రజాస్వామ్య పరిపాలన.



Scanned by CamScanner

3. పెట్టుబడికి పరిమిత ప్రతిఫలం.

4. సంస్థలో సభ్యుని లావాదేవీల నిష్పత్తిలో లాభాల పంపకం.

బి) **అత్యవసరము కాని సూత్రాలు**

1. రాజకీయాలకు కులమత ప్రసక్తికి దూరంగా ఉండటం.
2. రొక్కం వ్యాపారం.
3. విద్యాభివృద్ధి

**1966 ప్రకటించిన సూత్రాలు**

1. ఐచ్ఛిక సభ్యత్వము లేదా అందరికి సభ్యత్వంలో సమానావకాశాలు కల్పించడం.
2. ప్రజాస్వామ్య నియంత్రణ.
3. పెట్టుబడి మీద పరిమిత ప్రతిఫలం.
4. మిగులు మొత్తముల సమాన పంపకం.
5. సహకార విద్య
6. సహకార సంస్థల మధ్య సహకారం.



Scanned by CamScanner

**1995లో రూపొందించిన సహకార సూత్రాలు**

**విలువలకు సంబంధించిన సహకార గుర్తింపు:**

సహకార సంస్థలు ప్రధానంగా స్వయం పోషక, ప్రజా స్వామిక, సమానత్వం, న్యాయ, సంఘీభావము కలిగి ఉండాలి. సభ్యులు నైతిక విలువల పట్ల నమ్మకము, నిజాయితీ కలిగి ఉండి, ఇతరుల విషయంలో నిష్కపటముగా, సాంఘీక బాధ్యతలో మెలగాలి.

**సహకార సూత్రాలు**

1. స్వచ్ఛంధ, సార్వజనిక సభ్యత్వం
2. ప్రజాస్వామికంగా సభ్యుని ఆధిపత్యం
3. సభ్యుడి ఆర్థికపర భాగస్వామ్యం
4. స్వతంత్రత మరియు స్వయం పాలనాధికారం
5. సహకార విద్య, శిక్షణ మరియు సమాచారం.
6. సహకార సంస్థల మధ్య సహకారం
7. సామాజిక బాధ్యత.



Scanned by CamScanner

**సహకార సాహిత్యాలు : బుక్ నెం. 7**

# సహకార ప్రబోధము

## ప్రశ్నలు - జవాబులు



ప్రచురణ :
సహకార సంక్షేమ సమితి
**సహకార ధర్మప్రచార, సేవా సంస్థ**
నెం. 1-10-134/11(3), మయూర్‌మార్గ్,
బేగంపేట, హైద్రాబాద్ - 500 016.
ఫోన్ : 040-27768911

Scanned by CamScanner